ప్రజాశక్తి

బుధవారం 23 నవంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

ప్రభుత్వ నిబంధనలను అనుసరించి..

ధాన్యం కొనాలి

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ధాన్యం కొనుగోళ్లు పక్కాగా చేపట్టాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత శాఖల అధికారులు, రైస్‌మిల్లర్లతో మంగళవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు, అధికారులకు పలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలులో ఎవరైనా తప్పుచేస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన పంటలకు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. డిసెంబరు మొదటి వారం నుంచి రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలును ప్రారంభించాలన్నారు. క్రమపద్ధతిలో ప్రక్రియ చేపట్టడానికి అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. బాపట్ల జిల్లాలో సుమారుగా 5.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. ప్రజా అవసరాలను మినహాయించి ప్రాథమికంగా 1.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలు అనుసరించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడం కోసమే ఆర్.బి.కె.ల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని కలెక్టర్ విజయకష్ణన్ తెలిపారు. జిల్లాలో 89 రైస్ మిల్లులు ఉండగా 79 మిల్లులు ద్వారా మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. ముందుగా గుర్తించిన 153 రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలులో వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తప్పుచేస్తే ఎలాంటి వారినైనా ▶ 2లో

పరిశ్రమలకు చేయూతేదీ?

- ఇప్పటివరకూ 40 వేల మందికే పరిశ్రమల ద్వారా ఉపాధి
- జిల్లాలో జనాభా 22.88 లక్షలు..
- పనుల్లేక తప్పని వలసలు
- ప్రభుత్వ రంగంలో ఉన్న ఇంకొల్లు స్పిన్నింగు మిల్లు ప్రైవేటీకరణ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లాలో గ్రానైట్.. దాని అనుబంధంగా ఉండే పాలిషింగు యూనిట్లు.. ఇవి తప్ప ఇతర పరిశ్రమలు ఏవీ రావడం లేదు. ఇవి కూడా సగానికిపైగా సంక్షోభంలో పడ్డాయి. నడిచే వాటికన్నా మూతపడ్డవే ఎక్కువగా ఉన్నాయి. జిల్లాలో అనేక వనరులుంటే వాటి ఆధారంగా పరిశ్రమలు లేవు. ప్రోత్సాహకాలు అంతకన్నా లేవు. ఒక పారిశ్రామికవేత్త ఎక్కడైనా చిన్న పరిశ్రమ పెట్టేందుకు ముందుకు వస్తే అనుమతుల సమయంలోనే నరకం చూస్తున్నారు. అనుమతుల కోసమే అనేక సిఫార్సులు.. లంచాలు.. ఇలా ఒకటేంటీ ఈ పరిశ్రమ ఎవరి కోసం పెట్టాలిరా బాబూ..? అనే పరిస్థితి వస్తోంది. ట్రాన్స్‌ఫార్మర్ కోసం పెద్ద ఎత్తున సిఫార్సులు చేయిస్తేనే ఇస్తున్నారు. అనుమతుల దశలోనే అనేక ఆటంకాలు పెడుతున్నారు. సింగిల్‌విండో పద్ధతిలో అనుమతులు లేకపోవడం కూడా ఒక సమస్యగా మారింది.

ఇక ప్రభుత్వం ఇచ్చే మార్జిన్‌మనీ కోసమూ పెద్ద ఎత్తున రాజకీయాలు నడపాల్సిందే. ఈ పరిస్థితుల్లో పరిశ్రమలు రావడం లేదు. ఉన్నవే ప్రోత్సాహకాలు లేక మూతపడుతున్నాయి. ఇటీవల గ్రానైట్ యజమానులు తమపై వేసే పన్నులు, రవాణా ఇబ్బందులపై తీవ్ర ఆందోళన చెందారు. మంత్రులు జోక్యం చేసుకొని సిఎం జగన్ దృష్టికి తీసుకుపోగా ఆయన శ్లాబుల విధానం ప్రకటించారు. దాని వల్ల పెద్దగా జరిగిన మేలు ఏమీ లేదని యజమానులు పెదవి విరుస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ రంగంలో ఉన్న ఇంకొల్లు స్పిన్నింగు మిల్లునూ ప్రైవేటీకరించారు. నష్టాల్లో ఉందనే సాకుతో దాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. ఇప్పుడు జిల్లాలో ఒక్క పరిశ్రమను కూడా ప్రభుత్వం నడపడం లేదు. అన్నీ ప్రైవేటు వ్యక్తులవే..

జిల్లా విభజన చెందాక ఉన్న పరిశ్రమలు కూడా ఇతర జిల్లాలకు పోయాయి. ప్రస్తుతం జిల్లాలో 22.88 లక్షల మంది జనాభా ఉన్నారు. ఇందులో ఉద్యోగులు 50 వేల మంది వరకూ ఉంటారు. మిగతా జనాభాలో వ్యవసాయంపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తున్నారు. రైతులు, రైతుకూలీలుగా ఉన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో రెండు లక్షల మంది వరకూ ఉంటారని అంచనా. ప్రైవేటు ఉద్యోగాల్లో మరో రెండు లక్షలు మంది ఉన్నారు. జిల్లాలో పరిశ్రమల ద్వారా ఇప్పటి వరకూ కేవలం 39,741 మందికే ఉపాధి కల్పిస్తున్నారు. ఈ పరిశ్రమల్లో గ్రానైట్ రంగానివే ఎక్కువగా ఉన్నాయి. వీటిలో ఇతర రాష్ట్రాల కార్మికులే ఎక్కువగా పనిచేస్తుంటారు. బీహార్, ఒరిస్సా కూలీలే అధికం. స్థానికులు 20 శాతం మించి లేరు. చీమకుర్తిలోనే ఇతర రాష్ట్రాల కూలీలు 10 వేల మంది ఉన్నారు. మార్టూరు, బల్లికురవ కేంద్రాలుగా ఉన్న గ్రానైట్ ప్యాక్టరీల్లోనూ ఇతర రాష్ట్రాల కూలీలే ఎక్కువగా ఉన్నారు. గుండ్లాపల్లి వద్ద ఉన్న పరిశ్రమల్లోనూ స్థానికుల సంఖ్య 50 శాతం కూడా లేదు. పరిశ్రమల శాఖ నివేదికల ప్రకారం జిల్లాలో సూక్ష్మ ▶ 2లో

ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

పెండింగ్ సమస్యలు పరిష్కారమయ్యే వరకు..

పోరాటం కొనసాగిస్తాం..

- పిఎఫ్, ఎపిజిఎల్ఐ బకాయిలు చెల్లించాలి
- యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు
- కలెక్టరేట్ వద్ద ధర్నా విజయవంతం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారమయ్యేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పిఎఫ్, ఏపిజిఎల్ఏ డిఏ అరియర్స్, మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులకు సంబంధించిన ఆర్థిక బకాయిల విడుదల కోసం యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నా విజయవంతమైంది. ధర్నాను ప్రారంభించిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు దాచుకున్న పిఎఫ్, ఎపిజిఎల్ఏ మొత్తాలను ప్రభుత్వం వాడుకొని లోన్లు, క్లోజర్స్‌కు సంబంధించి మార్చి నుంచి ఒక్క పైసా మంజూరు చేయలేదన్నారు. దీంతో వివాహాలు, ఆరోగ్య సంబంధమైన ఖర్చులకు వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ఏడు డిఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ పిఆర్‌సి చర్చల సందర్భంగా ఆర్థిక బకాయిలు అన్ని 2022 మార్చి లోపు చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా నేటికీ నెరవేరలేదన్నారు. మెడికల్ బిల్స్, డిఏ అరియర్స్, సరెండర్ లీవ్స్ బిల్లులకు ఎప్పుడు మోక్షం కలుగుతుందో అర్థం కావట్లేదన్నారు. పిఎస్ఎస్ ఉద్యోగులకు రావాల్సిన డిఏ అరియర్స్‌కు సంబంధించిన మొత్తానికి ఐటి కట్టినా నగదు వారి ఖాతాలలో జమ కాకపోవటం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థికపరిస్థితి బాగుందని.. పురోగమిస్తుందని చెబుతున్నారని, ఉపాధ్యాయులకు ఒకటో తేదీ జీతాలు ▶ 2లో

ప్యాసింజర్ రైళ్లను

త్వరలోనే పునరుద్ధరిస్తాం..

- శరవేగంగా నుడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులు
- మార్కాపురం-పెద్దదోర్నాల రైల్వే నిర్మాణం కోసం కేంద్రానికి ప్రతిపాదనలు
- భారత దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

మాట్లాడుతున్న అరుణ్‌కుమార్ జైన్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

కరోనా వైరస్ దృష్ట్యా పలు ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేశామని, అవి త్వరలోనే పునరుద్ధరిస్తామని భారత దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. నంద్యాల–శావల్యాపురం మార్గమధ్యలో జరుగుతున్న రైల్వే డబుల్‌లైన్ నిర్మాణ పనులను పరిశీలించేందుకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైలులో అరుణ్‌కుమార్‌జైన్ వచ్చారు. అందులో భాగంగా మార్గం మధ్యలో మార్కాపురం రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుంతకల్–గుంటూరు మధ్య విద్యుత్‌తో నడిచే డబుల్ లైన్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే లైన్ సర్వే ▶ 2లో

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై

పోరాడేది పిడిఎఫ్ ఎమ్మెల్సీలే..

▲ 4లో

పరిశ్రమలకు చేయూతేదీ?

(మొదటిపేజీ తరువాయి)

చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలు 2899 ఉన్నాయి. వీటిలో 27,642 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఈ ఏడాది 734 చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు పెట్టగా వాటిలో 4916 మందికి ఉపాధి కల్పిస్తున్నారని నివేదికలు విదితం చేస్తున్నాయి. ఈ ఏడాది పెట్టినవన్నీ గ్రానైట్ పరిశ్రమలే ఎక్కువగా ఉన్నాయి. కొత్తగా పరిశ్రమ వచ్చిందంటే గ్రానైట్ పాలిషింగు యూనిట్ తప్ప మరో రంగంలో కనిపించడం లేదు. ఇక భారీ పరిశ్రమలు ఇప్పటికే జిల్లాలో 25 ఉన్నాయి. వీటిల్లో 7183 మందికి ఉపాధి దొరుకుతోంది.

జిల్లాలో అనేక రంగాలు ఉంటే వాటిల్లో పరిశ్రమలు రావడం లేదు. ఆక్వా రంగం సంక్షోభంలోనే ఉంది. కొత్తగా ఫ్యాక్టరీలు రావడం లేదు. జిల్లాకు గత ప్రభుత్వం ప్రకటించిన ఆక్వా ప్రాసెసింగు యూనిట్ ప్రశ్నార్ధకమైంది. విదేశాలకు ఎగుమతులున్న రంగం ఇది కూడా.. ఈ రంగంలో పెట్టుబడులు పెద్దగా రావడం లేదు. ప్రోత్సాహకాలు లేవు. పొగాకు రంగానికి వస్తే కేంద్రానికే ఏటా రూ.40 వేల కోట్లు ఈ ఉత్పత్తులపై ఆదాయం వస్తోంది. రాష్ట్రంలో 70 శాతం పొగాకు ఇక్కడే పండు తోంది. పొగాకు రంగంలో ఉన్న ప్రాసెసింగు యూనిట్లు మూతపడుతున్నాయి. గుండ్లాపల్లి వద్ద సిరి ఆగ్రో మూతపడింది. ఉలవపాడు వద్ద ఉన్న పిటిపి కూడా పూర్తిగా పనిచేయడం లేదు. పారిశ్రామికవేత్త బెల్లం కోటయ్య పెద్ద కంపెనీ పెట్టారు. ఆయనకూ తగిన ప్రోత్సాహం లేక నష్టాల్లో ఉన్నారు. సుబాబుల్ లక్షన్నర ఎకరాల్లో పండుతోంది. ఒక వైపు న్యూస్‌ప్రింట్ ధరలు రెట్టింపయ్యాయి. ఇక్కడ సుబాబుల్ రైతులకు ధరల్లేవు. కర్రను కారుచౌకగా కొంటున్నారు మిల్లర్లు. జిల్లాలో పేపరు, ప్లైవుడ్ పరిశ్రమలకు అవకాశం ఉంది. రామాయపట్నం వద్ద గత ప్రభుత్వం పేపరు పరిశ్రమకు శంకుస్థాపన చేసింది. అక్కడ పరిశ్రమ రాలేదు. మామిడి, బత్తాయి, నిమ్మ పండ్లు బాగా పండుతున్నాయి. వీటి ఆధారంగా జ్యూస్ ఫ్యాక్టరీలకు అవకాశం ఉంది. టమోటాలు విరివిగా పండుతాయి. వీటిని కనీసం నిల్వ చేసేందుకు కూడా శీతల గిడ్డంగులు లేవు. మామిడి, సపోటా పచ్చిగా ఉన్నప్పుడే ఎగుమతులు చేస్తున్నారు. తీరప్రాంతంలో ఫిషింగు హార్బర్లు ప్రకటించారు. పశ్చిమాన ఉన్న పలకల పరిశ్రమ కుదేలైంది. ఆయిల్ మిల్లులు మూతపడుతున్నాయి. డాల్ మిల్లులు, రైసు మిల్లులు పూర్తిస్థాయిలో నడవటం లేదు. మాల్స్ రాకతో భారీగా సరుకు కొనుగోలు చేసి వాళ్లే ప్రాసెసింగు చేసి విక్రయిస్తున్నారు. దీంతో వేలాది మందికి ఉపాధి పోయింది. ఫ్యాక్టరీల్లో కనీసం 50 వేల మందికి కూడా ఉపాధి లేదు. దీంతో ఏటా సామాన్యులు పనుల కోసం ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వలస పోతున్నారు. వలస కూలీల కోసమే ఆర్టీసీ భారీగా బస్సులు నడపాల్సి వస్తోంది. ఇప్పటికైనా పాలకులు పరిశ్రమలు పెంచి.. జిల్లాలో యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్యాసింజర్ రైళ్లను త్వరలోనే పునరుద్ధరిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఈ పాటికే 80 శాతం పనులు పూర్తయినట్లు పేర్కొన్నారు. ఈ రైలు మార్గాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి కేంద్రం అన్ని చర్యలూ తీసుకున్నట్లు తెలిపారు. మార్కాపురం నుండి పెద్దదోర్నాల వరకు నూతన రైలు మార్గం ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. దోర్నాల నుండి ఒంగోలు వరకు రైల్వే లైన్ నిర్మాణానికి కూడా రైల్వే బోర్డుకు ప్రతిపాదన పంపించామన్నారు. సౌత్‌సెంట్రల్ రైల్వే జోన్ కంటే దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోనే సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి రైల్వే ప్రభు త్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల కంటే కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనే రైల్వే పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ఆసక్తిగా ఉందన్నారు. మార్కాపురం రైల్వే సేష్టన్‌లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా సేష్టన్ ఆవరణలో నిర్మించిన వ్యాయామ శాల, చిన్నారుల పార్కులను ప్రారంభించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్ర మంలో బిసిఒ ఆర్.ధనుంజయ్, ఎం.రవీంద్రనాథ్‌రెడ్డి, గుంటూరు డిఆర్ఎమ్ రామకృష్ణ, సీనియర్ డిఓఎంవి రాంబాబు, సీనియర్ డిసిఎం నరేంద్ర వర్మ, మార్కాపురం స్టేషన్ మాస్టర్ జనార్ధన్ పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, పేదరికమే ప్రామాణికంగా తీసుకుంటూ సిఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. యర్రగొండపాలెం మండలంలోని కాశికుంట తాండాలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ ఇంటింటికి వెళ్ళి ప్రజల బాగోగులను తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ఆరా తీశారు. అనంతరం నూతనంగా నిర్మించిన రైతు భరోసా, విలేజి హెల్త్ క్లీనిక్ భవనాలను ప్రారంభించారు.

వీల్‌చైర్‌లో కూర్చొని తిరుగుతూ

మంత్రి సురేష్ మోకాలికి శస్త్ర చికిత్స జరిగి నెల రోజులు కూడా గడవకముందే ఒక వైపు వైద్యులు విశ్రాంతి తీసుకోమని కోరుతున్నా మరో వైపు మోకాలి నొప్పితో బాధపడుతున్నా నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే తన ధ్యేయమంటూ గత మూడు రోజులుగా మంత్రి సురేష్ నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇదే

వీల్ చైర్‌లో కూర్చుకొని గడపగడపకూ తిరుగుతున్న మంత్రి

క్రమంలో కాశికుంట తాండాలో గడప గడపకు వెళ్ళేటప్పుడు సైతం మోకాలి నొప్పితో వీల్‌ఛైర్‌లో కూర్చొని గడప గడపకూ తిరిగారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్, జడ్‌పిటిసి విజయభాస్కర్, మాజీ ఎంపిపి బాలగురవయ్య, డిఎల్‌డిఒ సాయికుమార్, ఎఎంసి మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, తహశీల్దారు రవీంద్రారెడ్డి, ఎంపిడిఒ రామసుబ్బరంగయ్య, వైసిపి నాయకులు పిచ్చయ్య, ఏకుల ముసలారెడ్డి, లక్ష్మానాయక్, హరిబాబునాయక్, పంచాయితీ కార్యదర్శి రామారావునాయక్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - కొత్తపట్నం

కొత్తపట్నంలోని ఆర్‌బికె-2 వద్ద ప్రకృతి వ్యవసాయంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయకుమార్ ప్రకతి వ్యవసాయంలో తీసుకోవాల్సిన సార్వత్రిక సూత్రాల గురించి అవగాహన క్లఇ్పంచారు.. అనంతరం వేరుశనగ, వరి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో ప్రకృతి వ్యవసాయం మేనేజరు వి. సుభాషిణి, మహేష్, నరసింహులు, రెడ్డెప్ప, రామారావు, సురేష్ ,ప్రేమానందం ,శశి, సునీత, శ్యాంబాబు, ప్రవీణ్ పాల్గొన్నారు

పోలీసు స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-సంతనూతల పాడు రూరల్

సంతనూతలపాడు పోలీస్‌స్టేషన్‌ను ఒంగోలు డిఎస్‌పి యు.నాగరాజు మంగళ వారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీసు స్టేషన్‌ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బంది పనితీరు గురించి ఎస్ఐ శ్రీకాంత్ అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సిఐ రాంబాబు, స్థానిక ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోరాటం కొనసాగిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. ఈ ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని అనేక సార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ ప్రయోజనం లేక ఆందోళన బాట పట్టవలసి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే 30వ తేదీ విజయవాడలో మహా ధర్నా చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో యుటిఎఫ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా రాష్ట్ర నాయకులు కె.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓవి వీరారెడ్డి, ఎస్.రవి, సహాధ్యక్షురాలు జి.ఉమా మహేశ్వరి, కోశాధికారి కె.లక్ష్మినారాయణ, జిల్లా నలుమూలల నుంచి 500 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉపేక్షించేది. లేదని హెచ్చరించారు. అధికారులు, మిల్లర్లు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసే అంశాలు, మార్గదర్శకాలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరుగాలం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి ఆర్థిక చేయూత నివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు తెలిపారు. ఈ-క్రాప్ బుకింగ్ ద్వారా బాపట్లలో ధాన్యం ఉత్పత్తి పై అంచనా వేశామన్నారు. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలకు గోనెసంచులు సరఫరా చేశామన్నారు. సాధారణ రకం క్వింటా ధాన్యం ధర రూ.2,040గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గ్రేడ్-ఏ రకం ధాన్యం క్వింటా ధర రూ.2,060గా ప్రకటించిందన్నారు. సాంకేతిక పరమైన సమస్యల పరిష్కారానికి ఈ నెల 23 నుంచి సంబంధిత సిబ్బందికి శిక్షణ ఇస్తామన్నారు. ధాన్యం కొనుగోలు తదుపరి రవాణా కోసం వాహనాలు గుర్తించామని, హమాలీలను సిద్ధం చేశామన్నారు. రైతులకు నష్టం లేకుండా గ్రామాలలో రైతు సమావేశాలు నిర్వహించాలన్నారు. ఏ ప్రాంతంలో ఎలాంటి రకం ధాన్యం పండుతుందో వాటి ఆధారంగా ధాన్యం కొనుగోలు సులువుగా చేపట్టడానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించు కోవాలని అధికారులకు జెసి పలు సూచనలు చేశారు. అనంతరం రైస్ మిల్లర్ల అసోసియేషన్ కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు తదితరులు వివిధ సమస్యలను కలెక్టర్ దష్టికి తెచ్చారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎమ్ శ్రీలక్ష్మి, పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్, డి.సి.ఓ. రామారావు, వివిధ శాఖల అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

ఫ్యాటీ లివర్‌పై అవగాహన

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

మద్యం తాగే వారికి ఫ్యాటీ లివర్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హాస్పిటల్ అధినేత డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. ఒంగోలు ప్రభుత్వ వైద్యకళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ ఎపి చాప్టర్ ఆధ్వర్యంలో హర్షిణీ డిగ్రీ కళాశాలలో నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్‌పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ షుగర్ వ్యాధి మరియు ఊబకాయంతో బాధపడుతున్న వారిలో నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి వస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యకళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బుర్రి తిరుమలరావు మాట్లాడుతూ ఆహారపు అలవాట్లలో మార్పులు, పండ్లు, కూరగాయాలు ఎక్కువగా తినడం, జింక్ ఫుడ్స్, ఫ్రైడ్ ఫుడ్, స్వీట్లు తక్కువగా తినడం ద్వారా ఫ్యాటీ లివర్ వ్యాధి రాకుండా చూసుకోవచ్చునని తెలిపారు. డాక్టర్ కె. రాధిక మాట్లాడుతూ ప్రతి రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయం చేసి కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవాలన్నారు. ఫైబ్రోస్కాన్ ద్వారా లివర్ పనితనాన్ని తెలుసుకోవచ్చునని తెలిపారు. అనంతరం వైద్యవిద్యార్థి అజిబిత్ నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

ఒంగోలు డెయిరీని పునరుద్దరించాలి

ప్రజాశక్తి-చీమకుర్తి

ఒంగోలుడెయిరీని పునరుద్ధరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పాటిమీద పాలెం పాల సొసైటీలో సంగం డెయిరీ సూపర్‌వైజర్ సురేష్‌తో కలిసి పాల రైతులకు మంగళవారం బోనస్‌ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పమిడి వెంకటరావు మాట్లాడుతూ రైతు సంఘం మండల కార్యదర్శి దివంగత క్రిష్టిపాటి కోటరెడ్డి సారధ్యంలో పాటిమీదపాలెం సొసైటీ ఒంగోలు డెయిరీలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు.ఎఅమూల్ సంస్థ కోసం ఒంగోలు డెయిరీని పూర్తిగా మూసివేయడం దుర్మార్గమన్నారు. లీటరు పాలకు రూ.70 గిట్టుబాటు అయేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ సూపర్‌వైజర్ మక్కెన సురేష్, రైతు సంఘం నాయకులు క్రిష్టిపాటి చిన్నపురెడ్డి, మూలె రామాంజనేయరెడ్డి, కుమ్మిత శ్రీనివాసులరెడ్డి, క్రిష్టిపాటి బక్కిరెడ్డి, పాలరైతులు పాల్గొన్నారు.

బోనస్ పంపిణీ చేస్తున్న పమిడివెంకటరావు

CHANGE OF NAME

I, **KANAPALA ESTERU RUTHAMMA** (Old Name), W/o. **KANAPALA SANTHARAO**, R/o. D.No. 56-1-5/59, Balaji Nagar,Ongole, Prakasam Dt- 523001, Andhra Pradesh. I have changed my name from **KANAPALA ESTERU RUTHAMMA** to **KANAPALA ESTHERUTHAMMA** (New name), W/o. **KANAPALA SANTHARAO**, Hence forth i will be known as **KANAPALA ESTHERUTHAMMA** will be applicable for all purposes

CHANGE OF NAME

I G P B Yogeswara Rao (old name) S/o Chinna Brahmaiah residing at D.No. 5-172, Koneti Street, Markapur, Prakasam(Dt),A.P.,-53316,India,I changed my Name to GPB Rama Yogeswara Rao (new name). Hence forth I will be known as G P B Rama Yogeswara Rao.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఐ.ఎ.138/2021

ఇన్

ఓ.ఎస్.14/2021

షేక్ ఖాశింపీరా .... **పిటీషనర్/వాది**

వర్సెస్

షేక్ ఖాజా మహమ్మద్ షరీఫ్ అండ్ ఇతరులు

నలుగురు .... **రెస్పాండెంట్స్/ప్రతివాదులు**

2వ రెస్పాండెంట్ అడ్రసు

షేక్ మహబూబ్ బాష, తండ్రి: ఖాదర్‌సాహెబ్ (లేట్)
వయసు: 50 సం॥, ముస్లిం, ప్రైవేట్ ఉద్యోగి
పోలీస్ స్టేషన్ రోడ్డు, కొమరోలు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

2వ ప్రతివాదిపై నోటీసు

పై నెంబరు గల దావా వాది ప్రతివాదులపై భాగ హక్కు కొరకు వేసియున్నాడు. అయితే సదరు కోర్టు వారు పంపిన నోటీసులను నీవు తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నావు. కావున శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు నీవు 15-12-2022వ తేదీన వాయిదా వేసినారు. కావున నీవు ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా గానీ లేక ప్లీడర్ గారి ద్వారా హాజరై నీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనియెడల నీ పరోక్షమున తీర్మానించబడునని ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా నీకు తెలియజేయడమైనది.

(పై కోర్టు వారి అనుమతితో)

వాయిదా: 15-12-2022 **జె.ఎస్.ఆర్.కృష్ణశాస్త్రి,**
మార్కాపురం బిఎస్‌సి, ఎల్ఎల్‌బి
సెల్: 9885456270
మార్కాపురం-523316

సీఎం జగనే ప్రాణం పోశారు

- సీఎం చొరవతో రూ.1.50 కోట్ల ఖర్చుతో వైద్యం
- పూర్తిగా కోలుకుని విధులకు సిద్ధమైన డాక్టర్ భాస్కర్
- ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కారంచేడు

కరోనా బాధితులకు వైద్యం చేస్తూ తానూ కరోనా బారినపడి మృత్యువు అంచుకు చేరిన కారంచేడు ప్రాథమిక వైద్యశాల వైద్యులు భాస్కర్ అప్పటి మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చొరవతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదుకుని ప్రాణం పోశారు. తనకు ప్రాణదానం చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని డాక్టర్ భాస్కర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయనకు కృతజ్ఞత తెలియజేశారు. అలాగే తనకు పూర్తి సహాయ సహకారాలు అందించి అండగా నిలబడిన కారంచేడు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆయన మళ్లీ విధులకు సిద్ధమయ్యారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తొలిసారిగా కారంచేడులో కరోనా కేసులు వెలుగుచూశాయి. ఆ సమయంలో కారంచేడు ప్రభుత్వ వైద్యశాల వైద్యుడిగా భాస్కర్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన భార్య డాక్టర్ భాగ్యలక్ష్మి ఒంగోలు రిమ్స్ రేడియాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. తొలినాళ్లలో 2020 ఏప్రిల్ 24న వైద్యుడు భాస్కర్‌కి కరోనా సోకడంతో తొలుత ఆయన గుంటూరు

ముఖ్యమంత్రిని కలిసిన డాక్టర్ భాస్కర్ కుటుంబ సభ్యులు

జనరల్ ఆస్పత్రిలో, తర్వాత విజయవాడ ఆయుష్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. అయినా తగ్గకపోవడంతో హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చేర్చారు. అప్పటికే రూ.50 లక్షల దాకా ఖర్చుచేశారు. సంపాదించిన డబ్బులతో పాటు అప్పు తెచ్చినా వైద్యానికి సరిపోలేదు. అపోలో వైద్యులు అతనికి ఊపిరితిత్తులు మార్పిడి చేయాలని దానికి దాదాపు రూ.1.5 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. ఆ సమయంలోనే రిమ్స్ ఒంగోలు రీజనల్ మెడికల్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, ఒంగోలు క్యాన్సర్ హాస్పిటల్ అంకాలజీ వైద్యుడు డాక్టర్ రామకృష్ణారెడ్డి సాయంతో అప్పటి మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిసి సాయం చేయాలని కోరారు. వైద్యుడి విషయాన్ని సీఎం వైఎస్ జగన్ దృష్టికి బాలినేని తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం చికిత్సకు ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించారు. ఆ మేరకు ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించారు. దీంతో డాక్టర్ భాస్కర్ ఆరోగ్యం కుదుటపడింది. ఇటీవలే కోలుకున్నారు. డాక్టర్ కుటుంబ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే బాలినేనిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనకు పునర్జన్మ ఇచ్చిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి భాస్కర్ కుటుంబ సభ్యులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు భాస్కర్ ప్రజాశక్తితో మాట్లాడుతూ తాను ముఖ్యమంత్రిని కలిసి తనకు ప్రాణదానం చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారని, అలాగే తనకు మొదటి నుంచి ఆర్థిక సహాయం చేసి తనకు అండగా నిలబడిన కారంచేడు ప్రజలకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలో విధులకు హాజరు అవుతున్నట్లు భాస్కర్ తెలిపారు.

బీరువాను పరిశీలిస్తున్న ఎస్ఐ శ్రీరామ్

బంగారు నగలు చోరీ

ప్రజాశక్తి-మద్దిపాడు

ఇంటి తలుపుకు ఉన్న తాళం పగులగొట్టి మూడున్నర సవర్ల బంగారు నగలు దొంగలించిన ఘటన బూరెపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ, టీ శ్రీరామ్ కథనం మేరకు బూరెపల్లి గ్రామానికి చెందిన కొమ్మాలపాటి చంద్రిక తన బంధువు దశ దిన కార్యక్రమం కోసం సోమవారం మేదరమెట్ల వెళ్లగా గుర్తు తెలియని దొంగలు తలుపుల తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలు ఎత్తుకుపోయినట్లు చంద్రిక తమ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆలయ అభివృద్ధికి రూ.25 వేలు విరాళం

ప్రజాశక్తి-పర్చూరు: పర్చూరు మండలం చెరుకూరులోని ప్రసిద్ధి చెందిన త్రివిక్రమ స్వామి దేవాలయ అభివృద్ధికి గుంటూరు చైతన్య గ్రామీణ బ్యాంకు మేనేజరు తోటకూర సాయిసందీప్ దంపతులు రూ.25 వేలు ఇచ్చినట్లు ఇఓ నాగయ్య తెలిపారు. ఈ దంపతులు స్వామివారిని దర్శించుకొని, అర్చకుల ఆశీర్వాదం తీసుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నాగేశ్వరరావు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలం చెనుభొట్ల అగ్రహారం మాజీ సర్పంచ్ ముద్దన నాగేశ్వరరావు(75) దశదిన కర్మ జరిగింది. నాగేశ్వరరావు చిత్రపటానికి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఆర్టీసి మాజీ చైర్మన్ మల్లాది శివన్నారాయణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో గుంటూరులో నాగేశ్వరరావు మృతి చెందగా అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు.

గుప్త నిధుల కోసం.. ఇంట్లో తవ్వకాలు

అడ్డుకున్న గ్రామస్తులు ● రంగంలోకి దిగిన పోలీసులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామంలో గుప్త నిధుల కోసం మంగళవారం నాడు ఓ ఇంట్లో తవ్వకాలు మొదలుపెట్టారు. గ్రామస్తులు అడ్డుకోవడంతో ఆ విషయం పోలీస్ స్టేషన్‌కు చేరింది. వివరాల్లోకి వెళితే ఇలా ఉంది. గ్రామానికి చెందిన పేరూరి సుబ్బారావు అనే వ్యక్తి బింగినపల్లికి చెందిన ఈయన గ్రామం వదిలి ఒంగోలులో నివాసం. తనకు పూర్వీకుల నుంచి వచ్చిన గృహం అలాగే ఉంది. ఆ గృహంలో గుప్త నిధులు ఉన్నాయని తెలియటంతో గతంలో కూడా తవ్వకాలు చేశారు. మరోసారి మంగళవారం కూలీలను తీసుకొచ్చి తవ్వకాలు చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకోవడంతో నిలుపుదల చేశారు. ఈ విషయం పోలీసులకు తెలియడంతో పోలీసులు వెంటనే వెళ్లి నలుగురిని అదుపులోకి తీసుకొని విచారణ మొదలుపెట్టారు. ఒంగోలు కార్పొరేషన్‌లోని బలరాం కాలనీకి చెందిన రేపూరి బాబు, సింగోత్తి చేజర్లమ్మ, మోదుపాటి

గుప్త నిధుల కోసం ఇంట్లో తవ్విన గుంత

అల్లూరయ్య, నెల్లూరు జిల్లా లింగ సముద్రానికి చెందిన మన్నెం మల్లేష్‌ను పోలీసులు విచారించారు. పేరూరి సుబ్బారావు అనే వ్యక్తి బేల్దారు పనుందని అక్కడ పూజలు చేసిన గుంటల్లో తవ్వకాలు చేపడుతున్నాడని చెప్పారు. సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ ఫిరోజా ఫాతిమా రంగంలోకి దిగి ఒంగోలుకు చెందిన వారిని విచారించి బింగినపల్లి గ్రామానికి వెళ్లి ఆ గృహాలను పరిశీలించారు. గుప్త నిధుల కోసం తవ్వకాలు చేస్తున్నారని గ్రామస్తులు పోలీసులకు వివరించారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పోలీసులు చెప్పారు.

నాయీ బ్రాహ్మణులను ఆదుకుంటాం: వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

వెంకటేష్‌ను సన్మానిస్తున్న నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు

నాయీ బ్రాహ్మణులకు ఎప్పుడూ అండగా ఉంటామని, ప్రతి రంగంలోనూ ముందుకు వచ్చే విధంగా సహాయ సహకారాలు అందిస్తామని నియోజక వర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. సోమవారం బాపనయ్య కళ్యాణ మండపంలో చీరాల పేరాల పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీరాల వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, మునిసిపాలిటీ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డాక్టర్ హైమ సుబ్బారావు, డాక్టర్ తాడివలస దేవరాజు, ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ధరణికోట చిన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాడివలస కుమార్, సురేష్, కలవకురి మురళీ మోహన్, మార్కాపురం వెంకట రామారావు, చీమకుర్తి కృష్ణ చైతన్య, మాచవరపు వెంకటేశ్వర్లు, కలవకురి సుబ్బారావు, ఆతిన బోసుబాబు, వల్లూరి వెంకటస్వామి, వోలేటి మల్లికార్జునరావు, వల్లూరి శ్రీనివాస్‌రావు, మేడిసెట్టి సత్యనారాయణ, కొరవడ సత్యనారాయణ, చీరాల పేరాల పట్టణ నాయకులు, సంఘీయులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఐదుగురు వైద్యులకు ఉత్తమ అవార్డులు

ప్రజాశక్తి-చుండూరు

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉత్తమ వైద్య సేవలు అందించిన ఐదుగురు ప్రభుత్వ వైద్యులకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రతిభా పురస్కారం అందించారు. చుండూరు మండలం యడ్లపల్లి గ్రామ ఆరోగ్య కేంద్ర వైద్యుడు రాంబాబు, ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు ప్రవీణ్, మూల్పూరు ఆరోగ్య కేంద్రం వైద్యుడు శ్రీనివాస్, గుంటుపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యుడు షేక్ రమీజ్ అహ్మద్, వెల్లటూరు ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రామలక్ష్మి

యడ్లపల్లి పిహెచ్‌సి వైద్యుడు రాంబాబుకు అవార్డు ఇస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

అవార్డులు అందుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ అవార్డు అందుకున్న వైద్యులను అభినందించారు.

వెదుళ్లపల్లి పంచాయతీలో డిఎల్‌డిఒ విచారణ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: గతంలో వెదుళ్లపల్లి పంచాయతీలో కార్యదర్శిగా పని చేసిన షణ్ముఖరావు, అప్పటి స్పెషల్ ఆఫీసర్ పంచాయతీరాజ్ ఏఈ కష్ణారావు, ఈఓపిఆర్‌డి ఎలీషాబాబులను చీరాల డీఎల్‌డీఓ రాజేష్ విచారించారు. పలువురు గ్రామస్తులు అధికారులపై అవినీతి ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో మంగళవారం వెదుళ్లపల్లి పంచాయతీ కార్యాలయంలో విచారణ జరిపారు. సుమారు రూ.60 లక్షలకు సంబంధించిన పనుల్లో అవినీతి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత పత్రాలు, అధికారుల వాంగ్మూలాన్ని డీఎల్‌డిఓ నమోదు చేశారు. దీనికి సంబంధించిన రిపోర్టును ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఆయన తెలిపారు. 2019-20, 20-21 మధ్యకాలంలో జరిగిన పనుల్లో అవినీతిపై తాము ఇప్పటికే ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశామని గ్రామస్తులు తెలిపారు.

సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్‌పి వకుల్ జిందాల్

విచారణ వేగవంతం చేయాలి: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో నమోదయిన ఎస్సీ, ఎస్టీ కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ కేసులపై ఎస్‌పి సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం నమోదయిన కేసుల వివరాలు, వాటి పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసు ఫైల్స్‌ను పరిశీలించి సదరు కేసులలో దర్యాప్తు, నిందితుల అరెస్ట్, ఛార్జిషీటు దాఖలు, తదితర విషయాలలో అధికారులకు తగిన సూచనలు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టాలని, కేసుల విచారణ సమయంలో బాధితులతో మర్యాదగా నడుచుకోవాలని, పారదర్శకంగా, నిష్పాక్షపతంగా వ్యవహరిస్తూ వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు, దర్యాప్తులో అలసత్వం వద్దని, అలసత్వం వహించిన పోలీస్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అధికారులను హెచ్చరించారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్‌పి పి రమణ, డిసిఆర్‌బి డిఎస్‌పి జి లక్ష్మయ్య, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ ఎన్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై దాడులు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండలంలో అక్రమ మద్యం దుకాణాలపై ఇంకొల్లు పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం నిల్వలలు కలిగిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఇంకొల్లు ఎస్ఐ షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. రెండు వర్గాలుగా ఏర్పడి అక్రమ నిల్వలపై తనిఖీలు చేశామన్నారు. ఇంకొల్లులోని రామ మందిరం వెనుకగల కిరణా షాప్‌లో కడియాల రామారావు మద్యం బాటిళ్లను అక్రమంగా అధిక రేట్లకు అమ్ముతుండగా అరెస్ట్ చేసి అతని వద్ద గల 6 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. దుద్దుకూరు గ్రామంలోని వడ్డెర కాలనీ చెందిన గోగినేని పార్వతి మద్యం బాటిళ్లను అక్రమంగా అధిక రేట్లకు అమ్ముతుండగా అరెస్ట్ చేసి ఆమె వద్ద గల 6 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని పర్చూరు కోర్టుకు హాజరు పరిచామన్నారు. ఇంకొల్లు మండలంలో ఎవరైనా అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్న అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అటువంటి సంచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచగలమని, సదరు సమాచారం అందించే వారు 100 నెంబరుకు కానీ, సెల్ 9121102148 నంబరుకు సమాచారం అందించాలని నాయబ్ రసూల్ కోరారు.

తహశీల్దారు కార్యాలయంలో దస్త్రాలు అదృశ్యం

ప్రజాశక్తి-చీరాల: చీరాల మండల తహశీల్దార్ కార్యాలయంలో పలు కీలక రికార్డులు అదృశ్యమయ్యాయని డిప్యూటీ తహసీల్దార్ సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయంపై వన్ టౌన్ సిఐ మల్లికార్జునరావు, డిప్యూటీ తహశీల్దార్ సురేష్, నాయుడి నాగార్జున తెలిపిన వివరాలు మేరకు.. చీరాల తహసీల్దార్ కార్యాలయంలో గతంలో తహసీల్దార్ విజయలక్ష్మి విధులు నిర్వహించే సమయంలో వారు రెవెన్యూ శాఖకు సమర్పించిన సర్వీస్ దస్త్రాలు అదృశ్యమయ్యాయని, ఈ విషయంపై వేటపాలేనికి చెందిన విజిల్ బ్లోయర్ నాయుడు నాగార్జునరెడ్డి రెండు సంవత్సరాల క్రితం రెవెన్యూ శాఖ వారికి సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం దరఖాస్తు చేశారు. అయితే ఈ దరఖాస్తుకు రెవెన్యూ అధికారులు సమాచారం ఇవ్వకపోవటంతో నాగార్జునరెడ్డి రాష్ట్ర సమాచార కమీషన్ను ఆశ్రయించారు. కమిషన్ విచారణలో సమాచారం ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేశారు. అయితే కోరిన సమాచారం చీరాల తహసీల్దార్ కార్యాలయంలో లభ్యంగా లేదని తేల్చారు. అనంతరం ఈ దస్త్రాలు కనపడడం లేదని డిప్యూటీ తహసీల్దార్ పి సురేష్ సెప్టెంబర్ నెలలో ఒకటో పట్టణ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై న్యాయస్థానం అనుమతితో ఒకటో పట్టణ ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని సీఐ మల్లిఖార్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా నాయుడు నాగార్జున రెడ్డి తన ప్రకటనలో ప్రభుత్వ పరిపాలన గాడిలో పెట్టడానికి ప్రవేశపెట్టిన సమాచార హక్కు చట్టాన్ని సక్రమంగా వినియోగిస్తే ప్రజా ప్రయోజనాలను పరిరక్షించుకోవచ్చని తెలిపారు.

సిఎం వైఖరితో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

నదులు, వాగులు, వంకలను తోడేస్తున్న వైసీపీ నేతలు ● బ్లాక్‌లో రెట్టింపు ధరలతో బెంబేలు ● అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరంకుశ వైఖరితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా మారిందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఇసుక కృత్రిమ కొరత సృష్టించడంతో ఆర్థికపరమైన సమస్యలు మొదలయ్యాయని పేర్కొన్నారు. పట్టణంలోని 4వ వార్డులో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి కొర్రపాటి వెంకటేశ్వర్లు కాలికి శస్త్రచికిత్స చేయించుకోవడంతో ఆయనను మంగళవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలువురు ఎమ్మెల్యే వద్దకు వచ్చి ఇసుక ధర భారంగా మారిందని, ఎక్కువ ధర కారణంగా నిర్మాణాలు ఆపుకునే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ తీరుతో అవస్థలు పడుతున్నామని వాపోయారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారు. నిర్మాణ రంగంతో ముడిపడిన వేలాది పరిశ్రమలు నష్టాలు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. గతంలో టిడిపి పాలనలో ఉచిత ఇసుక విధానం అమల్లో ఉండేదని, నాడు అద్దంకి పట్టణ ప్రజలకు రవాణా ఖర్చులు మాత్రమే కలిపి ట్రాక్టర్ ఇసుక రూ.1200కు దొరికితే ఇప్పుడు వైసీపీ హయాంలో రూ.3500-5000రూపాయల వరకు పెరిగిందన్నారు. ఇది ప్రభుత్వ విధానం ప్రకారం లెక్కించిన రేటు మాత్రమే. అది కూడా సామాన్యులకు అందుబాటులో లేకుండా చేసి వైసీపీ నేతల నల్లబజారులో రూ.7,000 వరకు అమ్ముతున్నారన్నారు. జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వం వచ్చిన తరువాత ఇసుక రేట్లు తగ్గించి పేద వారిని ఆదుకుంటామని పేర్కొన్నారు. వైసిపి అధికారంలోకి రావడంతోనే నూతన ఇసుక పాలసీ తీసుకొని వచ్చి ఒక్కసారిగా ట్రక్కు ఇసుక రూ.5,000 నుంచి రూ.10,000 మధ్య పెంచేశారన్నారు. దీంతో నిర్మాణ రంగం కుదేలయ్యి దినసరి కూలీలు, తాపీ పని వారికి ఉపాధి లేకుండా పోయిందని పేర్కొన్నారు. వైసీపీ తీసుకొని వచ్చిన నూతన ఇసుక పాలసీ వారి పార్టీ నాయకులకు మాత్రం పెద్ద ఆదాయ వనరుగా మారిందని అన్నారు. సామాన్యునికి ఇసుక భారం కాకూడదనే ఉద్దేశంతో టిడిపి ప్రభుత్వం ఇసుకను 2016 మార్చి 2 నుంచి ఉచితంగా అందజేసిందని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి స్వార్థంతో తమ మద్దతుదారులకు దోచిపెట్టే విధంగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొర్రపాటి వెంకటేశ్వర్లును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

ప్రజలపై భారం వేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవాలనుకుంటున్న వైసీపీ ప్రభుత్వం నూతన ఇసుక విధానాన్ని రద్దు చేసి ఉచిత ఇసుక విధానాన్ని తీసుకు రావాలని గొట్టిపాటి డిమాండ్ చేశారు. తిమ్మాయపాలెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన గండు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను శాసనసభ్యులు కుమార్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కరి పరమేష్, అల్లంనేని కాశయ్య, నర్రా బుజ్జి, ఉప్పుటూరి పవన్ కుమార్ గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'పూలతోట' పథకాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఉద్యాన శాఖ జిల్లా అధికారి జెన్నమ్మ

పూల తోటలు పెంచే రైతులు పూలతోట విస్తీర్ణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల ఉద్యాన శాఖ జిల్లా అధికారి పీ జెన్నమ్మ అన్నారు. మంగళవారం బాపట్లలోని తన కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. పూల మొక్కలు పెట్టుకున్న తర్వాత అధికారులను సంప్రదించి ఎకరాకు రూ.6,400 పొందవచ్చని పేర్కొన్నారు. కావున ఔత్సాహిక రైతులు దగ్గరలోని రైతు భరోసా కేంద్రం లేదా ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

అనుమతులు లేని ఇళ్ల స్థలాలు కొనొద్దు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

అనుమతులు లేని లేఅవుట్లలో ఇళ్ల స్థలాలు కొని మోసపోవద్దని బాపట్ల డీఎల్పీవో పులి శరత్ బాబు అన్నారు. మంగళవారం బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెం గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసిన లేఅవుట్లకు సంబంధించిన యజమానులకు డీఎల్పీవో నోటీసులు జారీ చేయించారు. గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్లలో ప్లాట్లు అమ్మడం, కొనడం నేరమని, అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఝాన్సీలక్ష్మి, డాక్టర్ సాంబశివరావు, గ్రామ సర్వేయర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్టూవర్టుపురం గురుకులంలో తనిఖీ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల మండలం స్టూవర్టుపురం గ్రామంలోని గిరిజన గురుకుల పాఠశాలను బాపట్ల తహశీల్దార్ దీప్తి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో వసతులు పరిశీలించారు. భోజనం నాణ్యత, వసతి మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం పరిశీలించారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పాఠాలు ఎలా చెబుతున్నారో చూశారు. కొన్ని ప్రశ్నలు వేసి వారి ద్వారా సమాధానాలు రాబట్టారు. చదువులో బాగా రాణించి ఉన్నత స్థితికి చేరాలని విద్యార్థులకు చెప్పారు. గురుకులంలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో దోమల నివారణ చూడాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలన్నారు. తహసీల్దార్‌తో పాటు స్టూవర్ట్‌పురం విఆర్‌ఓ విజయలక్ష్మి, బేతపూడి విఆర్‌ఓ వలి బాబు ఉపాధ్యాయులు, వార్డెన్ ఎస్తేరు రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

హామీలు అమలు చేస్తున్న వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి-అద్దంకి: వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటవెంటనే నెరవేరుస్తోందని ఏపీ శాప్ నెట్ చైర్మన్ బాచిన కష్ణ చైతన్య అన్నారు. మంగళవారం నాగులపాడు జగనన్న లే అవుట్‌లో కాంట్రాక్టర్ ద్వారా ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాచిన కృష్ణ చైతన్య హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే లేఅవుట్లలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల ద్వారా గృహాలు పూర్తిస్థాయిలో పూర్తికావచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ మరియు అధికారులు చైర్‌పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్లు దేశ్ పద్మేష్, కె అనంతలక్ష్మితో పాటుగా కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ

ప్రజాశక్తి-రేపల్లె: గ్రామ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేయాలని రేపల్లె డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ (ఇన్‌ఛార్జి) బాలమ్మ అన్నారు. మంగళవారం రేపల్లె మండల పరిషత్ కార్యాలయంలో బాలమ్మ అధ్యక్షతన రేపల్లె డివిజన్ పరిధిలోని డిజిటల్ అసిస్టెంట్లకు సేవలు పథకాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తెచ్చిందని పేర్కొన్నారు. అవినీతికి, వివక్షకు తావు లేకుండా పరిపాలన అన్నది ప్రజలకు చేరువ కావాలన్న ప్రధాన ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో దాదాపు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500 సేవలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. ఈ సేవలను ప్రజలకు మెరుగైన విధానాల ద్వారా చేరే చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కె సాయి మల్లికార్జునరావు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లకు ఎస్‌పి అభినందన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

యువతులను రక్షించిన పోలీస్ సిబ్బందిని అభినందిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

చీరాల రామాపురం బీచ్ వద్ద సముద్రంలో మునిగి పోయిన ఇద్దరు యువతులను ప్రాణాలు సైతం లెక్కజేయ కుండా వారిని రక్షించిన మెరైన్ కానిస్టేబుళ్లు దార్ల పవన్ కుమార్, మోపిదేవి వెంకటేశ్వర్లులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. సముద్రపు నీరు తాగి మృత్యువుతో పోరాడుతున్న వారికి సిపిఆర్, ప్రాథమిక వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడటం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ ప్రజలను రక్షించడంలో పోలీసులు ఎల్లపుడూ ముందుంటారని, తమ ప్రాణాలు సైతం లెక్కచెయ్యకుండా ప్రజలను రక్షిస్తారని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది విధినిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కానిస్టేబుళ్లిద్దరికీ ప్రశంసాపత్రాలను ఎస్‌పి అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తపట్నం మెరైన్ ఇన్‌స్పెక్టర్ కె శ్రీనివాసరావు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్ పాల్గొన్నారు.

18 నుంచి ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలను ఒంగోలు ఎన్‌టిఆర్ కళాపరిషత్ మరియు ఇంకొల్లు ఎన్‌టిఆర్ అభిమానుల సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఇంకొల్లులో నిర్వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు తెలిపారు. పోటీలు ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు, సంగీత నృత్య ప్రదర్శనలు 360 డిగ్రీల రౌండ్ థియేటర్, 4 వేదికలు, గ్యాలరీ మధ్యలో ప్రేక్షకులు చూసేందుకు నిర్వాహణ ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. మధ్యమధ్యలో ప్రముఖుల ప్రసంగాలు, సత్కారాలు ఉంటాయని హరిబాబు వివరించారు. వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాల నిర్వహణకు కమిటీల ఏర్పాటు, నిధుల సమీకరణ చేయనున్నట్లు మాజీ సర్పంచ్ కొల్లూరి నాయుడమ్మ తెలిపారు. ఔత్సాహికులు ఆర్థిక, హార్థిక సాయం చేసి పోటీలను జయప్రదం చేయాలని నాయుడమ్మ కోరారు. సన్నాహక సమావేశంలో ఒంగోలు ఎన్‌టిఆర్ కళాపరిషత్ కార్యదర్శి ప్రసాద్, జెట్టి వెంకటేశ్వర్లు, షేక్ మహబూబ్‌బాషా, షేక్ ఉస్మాన్, షేక్ రఫీ, పంగులూరి హనుమయ్య, గుంజి వెంకట్రావు, వై దాసు, కె హరిబాబు, కరి లక్ష్మణబాబు, షేక్ మాబుల్లా తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఈదర హరిబాబు

భూ రక్ష పథకం ప్రారంభం

ప్రజాశక్తి-రేపల్లె

భూ రక్ష పథకాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్ విజయసారథి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకాన్ని రేపల్లె పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి విజయ సారథి అన్నారు. మంగళవారం రేపల్లె పట్టణంలోని ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో రీ సర్వే భూ రక్ష పథకాన్ని లాంఛనంగా కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె పురపాలక సంఘంలోని 28 వార్డులో గల గృహాలు, ప్రైవేటు స్థలాలు ప్రభుత్వ కార్యాలయాలను రీ సర్వే చేసి భూ రక్షా పత్రాలను అందజేస్తామని కమిషనర్ వివరించారు. 100 సంవత్సరాల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని పురపాలక సంఘాల్లోనూ అన్ని పట్టణాల్లోనూ ఈ రీ సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్ట మంగా సుబ్బారావు, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ విశ్వనాథ్‌గుప్తా, భూ సర్వే సంస్థ చైర్మన్ కృష్ణ చైతన్య, పురపాలకసంఘ సచివాలయ ప్రణాళిక శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

ప్రజాశక్తి-చీరాల

ఐసిడిఎస్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్ అన్నారు. పట్టణంలోని ఎన్జీఓ హోంలో సోమవారం వేటపాలెం ప్రాజెక్టు మహాసభ అధ్యక్షురాలు పి ప్రమీల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రైవేటీకరించటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. కేంద్రం నూతన విద్యా విధానం తీసుకొచ్చి అంగన్‌వాడీ కేంద్రాలను ఎలిమెంటరీ స్కూల్లో కలుపుతున్నారని అన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎన్ బాబురావు ఎం వసంతరావు మాట్లాడుతూ కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రాజెక్టు నూతన కమిటీ ఏర్పడింది. అధ్యక్ష కార్యదర్శులుగా పి ప్రమీల, ఏ బ్యూలా, కోశాధికారిగా పి హైమావతితో పాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల, శిరీష పద్మ గంట అనూష, లక్ష్మి, భూలక్ష్మి, ప్రసన్న, సాగరిక తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన పి ప్రమీల, ఏ బ్యూలా

ఖాతాదారులకు మెరుగైన సేవలందించటమే లక్ష్యం

ప్రజాశక్తి-పర్చూరు: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించటమే ధ్యేయంగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు కృషి చేస్తోందని మేనేజరు సిహెచ్ పృథ్వీ అన్నారు. బ్యాంకు అందించే పలు రకాల సేవలపై కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమం పర్చూరులో నిర్వహించారు. అనంతరం డ్వాక్రా మహిళలు, ఖాతాదారులతో స్థానిక బ్యాంకు ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేనేజరు పృథ్వీ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా స్వయం సహాయక గ్రూపుల ద్వారా రుణాలు ఇస్తున్నామన్నారు.

వెదుళ్లపల్లి పాఠశాలలో ఎంఇఒ పరిశీలన

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల మండలం విద్యాశాఖ అధికారి నిరంజన్ మంగళవారం వెదుళ్లపల్లి గ్రామంలోని ఎంపిపి పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న నాడు నేడు పనులు పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి రుచి చూశారు. రికార్డులు తనిఖీ చేశారు. ఈ అంతా బాగుందని విలేకరులకు తెలిపారు. నాడు నేడు పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరంలోని స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. టిడ్కో ఇళ్లు రాని వారికి వాటాధనం వెంటనే తిరిగి చెల్లించాలన్నారు. వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. జయప్రకాష్ కాలనీ ఎక్స్‌టెన్షన్‌లో స్థలాల బ్రోకర్ల ఆగడాలు అరికట్టాలన్నారు. చైతన్య కాలనీ, ఉదయం కాలనీలకు ఇంటిపన్నులు వేయాలని కోరారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను అసంపూర్తిగా నిర్మాణం చేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం నిర్మాణాలు పూర్తి చేసి ఉచితంగా ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీ ఇప్పటికీ నెరవేరలేదన్నారు. వెంటనే లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలన్నారు. ఇళ్లు రద్దుఅయిన వారికి వాటాధనంగా చెల్లించాల్సిన రూ.21కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు వేగవంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం నగర కార్యదర్శి జి. రమేష్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాలువలకు మరమ్మతులు చేపట్టాలన్నారు. జయప్రకాష్‌కాలనీ ఎక్స్‌టెన్షన్‌లో గుడిసె వాసులపై స్థలాల బ్రోకర్ల దౌర్జన్యాలను అరికట్టాలన్నారు. వీధివ్యాపారుల గుర్తింపు కార్డులను రెన్యువల్ చేయాలని కోరారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ సిపిఎం నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు అత్తింటి శ్రీనివాసులు, ఎస్‌డి.హుస్సేన్, దారా వెంకటేశ్వర్లు, శాఖా కార్యదర్శులు దారా వెంకటేశ్వర్లు, ధర్నాసి శ్రీనివాసులు, ఎం. లక్ష్మీనారాయణ, ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి, నగర నాయకులు కె.రాజేశ్వరి, కాలనీ నాయకులు ఆర్.సైదానాయక్, కోటమ్మ, సుబ్బమ్మ, సిఐటియు నాయకులు ధర్నాసి కోటయ్య, పావని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న నాయకులు

బహుమతులు అందజేస్తున్న ఎంపీ మాగుంట, మేయర్

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత : మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

బాలల హక్కుల పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. బాలల హక్కుల వారోత్సవాల ముగింపు సందర్భంగా కలెక్టరేట్ లోని స్పందన హాలులో డిఆర్‌ఒ బి. చిన ఓబులేసు అధ్యక్షతన మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ బాలలు స్వేచ్ఛగా ఎదిగి, విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు చేసిన చట్టాలను సమర్థంగా అమలు చేయడంలో న్యాయాధికారులు కూడా చురుకుగా తమ వంతు పాత్ర పోషించాలని ఎంపీ కోరారు. రాష్ట్ర బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలు నీలిమ, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు బత్తుల పద్మావతి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ గుడ్ టచ్ సమాజంలో ఎదురవుతున్న సందర్భాలను ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. సోషల్ మీడియా బ్యాడ్ టచ్, బారిన పడి మోసపోకుండా ఎలా వ్యవహరించాలో విద్యార్థినులకు వివరించారు. అనంతరం బాల్య వివాహాల నివారణ దిశగా అవగాహన కల్పించడంలో చురుకైన పాత్ర పోషించిన గార్ల పేట సర్పంచి వెంకటరావును సన్మానించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి ధనలక్ష్మి, సిడిపిఒలు, బాలసదన్ నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.30వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పామూరు

పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలోని ఎస్‌సి కాలనీకి చెందిన తాతపూడి రత్నం ఇటీవల మతి చెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న కనిగిరి ఎఎంసి మాజీ ఛైర్మన్ దారపునేని చంద్రశేఖర్ తన క్యాంపు కార్యాలయంలో మృతుడి కుమారుడు తాతపూడి జాన్‌కు రూ.30 వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జాన్ రత్నం కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పామూరు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ దేవరకొండ చెన్నకేశవులు, దారపునేని నరసింహ నాయుడు, తాళ్లూరి పాములయ్య, తాళ్లూరి రాజ, జాజం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని మండల ప్రత్యేకాధి కారి మంజుల తెలిపారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహ నిరోధక కమిటీ సభ్యులకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి నలమలపు అంజమ్మ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మంజుల మాట్లాడుతూ ఎక్కువమంది తల్లిదండ్రులు ఆడపిల్లలకు చదువు ఎందుకులే అని చిన్నవయస్సులోనే వివాహాలు చేస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు చేయడం వల్ల వారు వివిధ రకాల అనారోగ్యాలకు గురవుతారని తెలిపారు. నిరోధక కమిటీ సభ్యులు గ్రామాల్లో బాల్యవివాహాల కలిగే కష్ట,నష్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌డి బివిబి.కుమారి, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ప్రమీల, సుబ్బలక్ష్మి , డాక్టర్ నాగేశ్వరావు పాల్గొన్నారు

బాబూరావు రాంప్రసాద్

కెవిపిఎస్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కమిటీ (కెవిపిఎస్) సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా పేముల బాబూరావు, కోకన్వీనర్‌గా రామ్‌ప్రసాద్, సభ్యులుగా కె.రవి, ఆర్. వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసులు, టి.మహేంద్ర ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేసుపోగు మోజెస్, నాయకులు టి. రామారావు, టంగుటూరి రాము తదితరులు పాల్గొన్నారు.

హింస లేని సమాజాన్ని నిర్మిద్దాం

ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

హింస లేని సమాజాన్ని నిర్మించాలని, మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో మహిళలు విస్తతంగా పాల్గొనాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. స్థానిక సత్యనారాయణపురంలో ప్రచార కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ముగ్గురు మహిళల్లో ఒక మహిళ హింసకు గురవుతుందని తెలిపారు. ప్రతి ఏటా మహిళలపై హింస పెరుగుతుందన్నారు. దేశంలో మహిళలపై రోజుకు 86 అత్యాచారాలు, సగటున గంటకు 49 నేరాలు జరుగుతు న్నాయన్నారు. ప్రతి 78 నిమిషాలకు ఒక వరకట్న హత్య, ప్రతి 48 నిమిషాలకు ఒక దళిత మహిళ అత్యాచారానికి గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆడపిల్లకు విద్య, ఉద్యోగాలు సమాన వేతనాలు అందుబాటులో లేకుండా సమానత్వం అసాధ్యమన్నారు. మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మగవారితో పాటు సమాన అవకాశాలు కల్పించినప్పుడే అణిచివేత అంత మవుతుందన్నారు. పోరాటాల ఫలితంగా భారత రాజ్యాంగం మహిళలకు అనేక హక్కులు కల్పించిందన్నారు.ఇప్పటికీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు నోచుకోలేదని తెలిపారు. మహిళలపై జరుగుతున్న హింసకు ప్రధాన కారణమైన మద్యం ,మాదకద్రవ్యాలను నిషేధించాలన్నారు. ఇంటర్నెట్లో ప్రసార మాధ్యమాల్లో వస్తున్న అశ్లీలతను నిషేధించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు జరుగుతున్న హింస వ్యతిరేక మానవ హక్కుల పరిరక్షణ పక్షోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు ఎస్.మాలతి జి. ఆదిలక్ష్మి, కె.రాజేశ్వరి, జి.కళ్యాణి, బి.పెద్ద గోవిందమ్మ, జి.నాగేశ్వరమ్మ, కె.ఉద్యమ, వై.అంజనీదేవి, స్థానిక మహిళలు వై.మల్లేశ్వరి, ఎం.కుసుమ, ఆర్.తులసమ్మ ,పి. ఈశ్వరమ్మపాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకులు

అవినీతి, అక్రమార్జనకు పాల్పడుతున్న ...

ఎస్‌ఐను బదిలీ చేయాలని ఎస్‌పికి ఫిర్యాదు

ప్రజాశక్తి-ముండ్లమూరు

అవినీతి, అక్రమార్జనకు పాల్పడుతున్న ముండ్లమూరు ఎస్ఐ మల్లికార్జునరావుపై చర్యలు తీసువాలని కోరుతూ స్పందన కార్యక్రమంలో తాము ఎస్‌పి మల్లిక గర్గ్‌కు ఫిర్యాదు చేసినట్లు జడ్‌పిటిసి రత్నరాజు, ఎంపిపి సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐ మల్లికార్జునరావు ఎనిమిది నెలల్లో రూ.రెండు కోట్ల రూపాయల మేర అక్రమార్జనకు పాల్పడినట్లు తెలిపారు. మండలంలో 210 బెల్ట షాపుల ఉండగా ఒక్కొక్క షాపు వద్ద నెలకు రూ.5 వేల వంతున రూ.10.50 లక్షలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. మూడు ఇసుక రీచ్‌ల నుంచి ఒక్కొక్క రీచ్ వద్ద నెలకు రూ.లక్ష చొప్పున 3 లక్షలు వసూలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇసుక తోలుకొనేందుకు మండల పరిధిలోని మక్కినేని వారిపాలెం, తమ్మలూరు, పోలవరం ముండ్లమూరుకు చెందిన ట్రాక్టర్ల యజమానులతో ఒక్కొక్క ట్రాక్టర్‌కు నెలకు రూ.10 వంతున ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు వారు తెలిపారు. గుట్కా వ్యాపారులు ,బియ్యం వ్యాపారుల నుంచి లక్షలాది రూపాయల వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీసుస్టేషన్‌లో సివిల్ పంచాయతీలు చేస్తున్నట్లు తెలిపారు. బసవాపురంలో ఇంటి స్థలం విషయమై ఒకరి వద్ద నుంచి రూ.లక్ష తీసుకున్నట్లు తెలిపారు. యుఎం పురంలో పొలం వివాదంలో ఓ వ్యక్తి వద్ద నుంచి రూ.2 లక్షలు, మరో వ్యక్తి వద్ద నుంచి రూ. 40 వేలు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ఉల్లగల్లు గ్రామంలోట్రాక్టర్ ట్రాలీని చోరీ చేసిన నందమూరి నగర్ గ్రామానికి చెందిన నిందితుడి వద్ద నుంచి రూ.50 వేలు వసూలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా ఘర్షణపడి పోలీసు స్టేషన్‌కు వెళ్లితే వారి జేబులకు చిల్లులు పడుతున్నట్లు పేర్కొన్నారు. పోలీసు స్టేషన్‌లో కొందరు బ్రోకర్లను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా ఎస్ఐ అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు వారు వివరించారు. యుఎంపురం, ఈదర గ్రామాల్లో తిరునాళ్ల సందర్భంగా 11 విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయగా, ఒక్కొక్క ప్రభకు రూ.50 వేల వంతున వసూలు చేసినట్లు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటే పోలీసు అనుమతి పేరుతో ఒక్కొక్క విగ్రహం వద్ద రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకూ వసూలు చేసినట్లు తెలిపారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న ఎస్‌ఐపై చర్యలు తీసుకొని బదిలీ చేయాలని ఎస్‌పికి ఇచ్చిన ఫిర్యాదులో వారు పేర్కొన్నారు.

ముండ్లమూరు పోలీసుస్టేషన్

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని తుమ్మలబైలు ఎకో టూరిజం జంగిల్ పార్కునందు ప్రభుత్వం నూతనంగా సూపర్‌వైజర్ పోస్టులను నోటిఫికేషన్‌ను విడుదల చేసిందని ఫారెస్టు రేంజర్ విశ్వేశ్వరరావు మంగళవారం తెలిపారు. డిగ్రీ, ఎంబిఎ విద్యార్హతగా కలిగి, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ బాషలు తెలిసిన అభ్యర్థులు ఈ నెల 27వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. 28వ తేదిన స్థానిక అటవీశాఖ కార్యాలయంలో రాతపరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షల్లో రాణించిన వారికి నెలకు రూ.25వేలు వేతనం ఉంటుందన్నారు. వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

ఏకగ్రీవంగా ఎన్నిక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

గిరిజన సహకార మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన సహకార సంస్థకు మంగళవారం ఎన్నికల అధికారి బాలయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా 5గురు సభ్యులు నామినేషన్ వేయగా, వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ నెల 26న ఛైర్మన్‌ను ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. కుడుములు చిన్నవెంకటయ్య, దంసం గురవన్న, ఉత్తలూరి నాగేష్, భూమని పెద్దక్క, కుడుముల వెంకటేశంలు మెంబర్లుగా ఎంపికయ్యారు.

దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ నాసర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోర్నాల-1, దోర్నాల-2, దోర్నాల-4, నల్లగుంట్ల-1, బొమ్మలాపురం-2, గంట వానిపల్లి-1 వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అభ్యర్థులు ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 25వ తేదిన ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు.

పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

పంటల పరిశీలన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

రైతులు పంటలను పరిరక్షించుకోవడంతోపాటు ఇ-క్రాప్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్‌నాయక్ తెలిపారు. మండలంలోని అయినముక్కుల గ్రామంలో మంగళవారం మినుము పంటతోపాటు పలు రకాల పంటలకు పిచికారి చేసే విధానంతోపాటు పలు రకాల సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-పొన్నలూరు

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించడమే లక్ష్యమని కొండపి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చెరుక్కుంపాలెం, పరుచూరివారిపాలెం గ్రామాలలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఎవరైనా సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచి పి.బాలకోటిరెడ్డి, వైసిపి నాయకులు పద్మనాభరెడ్డి, బ్రహ్మారెడ్డి, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-దరిశి

మాట్లాడుతున్న జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లాపరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. దరిశి మండల సర్వసభ్య సమావేశం మంగళవారం మండల అధ్యక్షురాలు గోళ్లపాటి సుధారాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, గైర్హాజరైన అధికారులపై కలెక్టరుకు ఫిర్యాదు చేయాలని ఎంపిడిఒ కె కుసుమకుమారిని సూచించారు. పలు అభివృద్ధి పనుల నిమిత్తం జడ్‌పి నిధులు రూ.70లక్షలు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా ఎందుకు పనులు పూర్తి చేయలేదని ఆమె అధికారులను నిలదీశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నాడు-నేడు కింద నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి భోజనం పెట్టాలని, విద్యాదీవెన, వసతిదీవెన, అమ్మఒడి వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఇటీవల కాలంలో తాను చందలూరు ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. అక్కడ పలు రకాల సమస్యలను తాను పరిశీలించినట్లు, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా సమిష్టిగా మండల అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, తహశీల్దారు శ్రావణ్‌కుమార్, ఎంఇఒ కె. రఘురామయ్య, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు ఎస్‌ఎం బాషా, డిఇలు విఠల్ రాథోడ్, అక్బర్‌బాష, ఎఇలు వెంకటేశ్వర్లు, మధు, ఎఒ బాలక్రిష్ణనాయక్, ఐసిడిఎస్ సిడిపిఒ పార్వతి, ఎపిఒ కళ్యాణి, ఎపిఎం విజయ, వైద్యశాఖాధికారిణి కిరణ్మయి, ఎంటిసిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

నష్టపరిహారం కోసం వివరాల సేకరణ

ప్రజాశక్తి-కొండపి

ఎడి రవికుమార్

కొండపి పశు సహాయ సంచాలకుల పరిధిలో చనిపోయిన 162 పశువులకు వైఎస్ఆర్ పశునష్టపరిహారం అందాల్సి ఉందని ఏడి రవికుమార్ తెలిపారు. మంగళ వారం స్థానిక ఏడి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2019లో ప్రవేశ పెట్టిన వైఎస్ఆర్ పశు నష్టపరిహారం పథకంలో బాగంగా 2019 నుంచి చనిపోయిన 162 పశువులకు నష్టపరిహారం అందని రైతులు వివరాలు సేకరించారు. దానిపై నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. కొండపి సహాయ సంచాలకుల పరిధిలో కొండపితో పాటు, సింగరాయకొండ, పొన్నలూరు మండలాలున్నా యన్నారు. 3 మండలాల్లో 2019 నుంచి ఇప్పటి వరకు 242 పాడిపశువులు చనిపోగా వాటిలో 80 పశువులకు మాత్రమే నష్టపరిహారం అందిందన్నారు. మిగిలిన 162 పశువుల యజమానులకు పరిహారం అందిం చేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వన్నుట్లు తెలిపారు. అందులో ప్రభుత్వం ఇచ్చిన నామ్స్ ప్రకారం నాటు గెదే, ఆవుకు రూ.15వేలు, సంకరజాతి వాటికి రూ.30వేలు పరిహారంగా అందుతుం దన్నారు. అంతేకాక పశువు చనిపోయిన 24 గంటలలోగా సంబందిత పశువైద్యులకు సమాచారం ఇవ్వాలన్నారు. చనిపోయిన పశువు చెవికి పోగు, పంచనామా పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని తెలిపారు. అదే విదంగా సంబందిత పశుయజమాని ఆధార్,బ్యాంక్ ఖాతా పశువైద్యశాలలో సమర్పిస్తే వారికి పరిహారం జమ అవుతుందని చెప్పారు.

వ్యర్థాలతో వర్మీకంపోస్టు తయారీ

పేస్ కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్

ప్రజాశక్తి-టంగుటూరు

బీచ్‌లో చెత్తను శుభ్రం చేస్తున్న పేస్ కళాశాల విద్యార్థులు

సృష్టిలో పనికిరాని వస్తువు అంటూ ఏమీ ఉండదని, మనకు అవసరం లేక వదిలేసిన వ్యర్థాలతో కూడా వర్మీ కంపోస్ట్‌ను తయారు చేయవచ్చని పేస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం కళాశాల విద్యార్థులతో కలిసి అధ్యాపక సిబ్బంది "బీచ్ క్లీనింగ్ ఆఫ్ కొత్తపట్నం" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పల్లెపాలెం బీచ్‌వద్ద వ్యర్థాలను సేకరించి ఆర్గానిక్, ప్లాస్టిక్ రకాలుగా విడదీయడం జరిగింది. తీర ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు అనేక రకాల వస్తువులను బీచ్ పరిసర ప్రాంతాలలో ఎక్కడపడితే అక్కడ పడేయడం వలన అవి కుళ్లిపోయి ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ఈ విషయాలపై బీచ్‌లోని పర్యాటకులకు అర్థమయ్యేలా కళాశాల విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జీవీకే మూర్తి, స్టూడెంట్స్ డీన్ ఆర్ వీరాంజనేయులు, కళాశాల ఎఒ ఎం రమణబాబు, ఇన్‌స్టిట్యూట్ సోషల్ కోఆర్డినేటర్ ఎం మల్లికార్జునరావు, ఎన్‌ఎస్‌ఎస్ సభ్యులు పరమేష్, సురేష్, ఆధ్యాపక సిబ్బంది, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

ఇస్లాంపేటలో వైభవంగా గంధోత్సవం

ప్రజాశక్తి-చీమకుర్తి

బూచేపల్లిని సన్మానిస్తున్న ముస్లీం నాయకులు

స్థానిక ఇస్లాంపేటలోని మహబూబ్‌సుబానీ దర్గా గంధోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. మసీదు సెంటర్‌లోని దర్గాల వద్ద భక్తులు కులమతాలకతీతంగా పూజలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి పట్టణంలోని వివిధ కూడళ్ల గుండా గంధాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గుర్రంపై ఊరేగించారు. కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్‌కె ఫజులుల్లా, తహశీల్దార్ పిన్నిక మదు సూధనరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాపతువెంకటరెడ్డి, వైసిపి మండల నాయకుడు సిహెచ్‌మస్తాన్‌రెడ్డి, కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె యస్‌దానీ,ఎస్‌కె ఖాజా,మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె అహమ్మద్‌బాషా, ముస్లీం నాయకులు ఎస్‌కె రఫీ,అల్లాభక్షు పాల్గొన్నారు.



రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విజయ్‌కుమార్, సత్య

రోశయ్యకు నివాళి

ప్రజాశక్తి-కొండపి

మాజీ ముఖ్యమంత్రి వర్యులు కొణిజేటి రోశయ్య వర్థంతి సందర్భంగా హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమానికి సంతనూతలపాడు మాజీఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రైతులకు రసీదులు అందజేస్తున్న విఎఎ

రైతులకు ఈ క్రాప్ రశీదులు అందజేత

ప్రజాశక్తి-కొండపి

ఇ క్రాప్‌లో పంటల వివరాలు నమోదు చేసుకున్న రైతులకు రసీదులు అందజేయడం జరిగిందని కొండపి-1 విఎఎ వెంకటనారాయణ తెలిపారు. మంగళవారం కొండపిలోని రైతు భరోసా కేంద్రం వద్ద పంట క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులకు రసీదులందజేశారు. రసీదులో రైతు వేసిన పంట వివరాలు, విస్తీర్ణం తదితర వివరాలు పొందుపరచడం జరిగిందని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుడు ఆరికట్ల హరినారా యణ,రైతులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని చెన్నుపాడు సచివాలయంలో మంగళవారం పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి.రత్నజ్యోతి, పాల్గొన్నారు.

జిల్లా నేషనల్ గ్రీన్స్ స్కార్ఫ్స్

కో ఆర్డినేటర్‌గా సజీవరాజు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని పెద్దబొమ్మలాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బయాలజీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సజీవరాజును జిల్లా నేషనల్ గ్రీన్స్ స్కార్ఫ్స్ కోఆర్డినేటర్‌గా నియమిస్తూ విద్యాశాఖాధికారి విజయభాస్కర్ చేతుల మీదుగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా సజీవరాజు మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో పచ్చదనం-పరిశుభ్రత పాటించడంతో పాటు ఇసిఓ క్లబ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పారిశుధ్యంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

వరికోతలు నిలిపివేయండి : ఎఒ

ప్రజాశక్తి-అమృతలూరు

ప్రస్తుతం బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం అల్పపీడన ప్రభావం వలన రాబోయే రెండు రోజులు వర్ష సూచన ఉన్నందున రైతులు వరి కోతలు తాత్కాలికంగా నిలిపివేయాలని మండల వ్యవసాయ అధికారి ఉయ్యూరు లోకేశ్వరి సూచించారు. కోతలు కోసి ఉన్నట్లు అయితే వర్షం తగ్గిన తర్వాత దిబ్బల మీద లేదా ఎత్తైన ప్రదేశంలో ఆరబెట్టి పనలు మొలక రాకుండా 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలని ఎఒ సూచించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - దొనకొండ:
వార్షిక తనిఖీలో భాగంగా నంద్యాల నుంచి గుంటూరు వరకు దక్షణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా మంగళవారం దొనకొండ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి జీఎంకు ఘనస్వాగతం పలికారు. దొనకొండ రైల్వే స్టేషన్ పరిధిలోని పలు సమస్యలపై ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కరోనాకు ముందు దొనకొండలో పలురకాల ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచేవని కరోనా సమయంలో వాటి నిలుపుదలను రద్దుచేశారన్నారు. దీంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మరలా దొనకొండలో ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని జీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి ఎమ్మెల్యే సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్, స్థానిక సర్పంచి కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, ఎంపిపి బొరిగొర్ల ఉషామురళీ, విశ్వభారతీ విద్యాసంస్థల కరస్పాండెంట్ రామిరెడ్డి, పాల్గొన్నారు.

తర్లుపాడు : వార్షిక తనిఖీలో భాగంగా దక్షిణ మధ్యరైల్వే జనరల్‌మేనేజర్ అరుణకుమార్‌జైన్ మంగళవారం తర్లుపాడు రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పలు సంఘాల నాయకులు ఆయనను కలిసి రైల్వే సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. గతంలో తర్లుపాడులో ప్యాసింజర్ రైళ్లు హాల్టింగ్ ఉండేదని ఇప్పుడు స్టాపింగ్ లేదని తెలిపారు. దీంతో సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని

జిఎంకు స్వాగతం పలుకుతున్న ఎంపి, ఎంపిపి దంపతులు

ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, తర్లుపాడు జర్నలిస్టు ప్రెస్‌క్లబ్ అసోసియేషన్ సభ్యులు, రైతు సంఘ అధ్యక్షుడు పాపిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు : గుంటూరు నుండి వయా మార్కాపురం మీదుగా తిరుపతికి వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లను కురిచేడులో ఆపాలని మంగళవారం దొనకొండ రైల్వే స్టేషన్‌కి పర్యటనకి వచ్చిన ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసుల రెడ్డికి కురిచేడు జడ్‌పిటిసి నుసుం వెంకట నాగిరెడ్డి ఆధ్వర్యంలో మండల వైకాపా నాయకులు వినతి పత్రం సమర్పించారు. దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఎంపి మాగుంటకు వివరించారు. కావున ఎక్స్‌ప్రెస్ రైళ్లను కురిచేడులో హాల్టింగ్ ఏర్పాటుచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వూట్ల వెంకటేశ్వర్లు, నుసుం నాగిరెడ్డి (ప్రిన్సిపాల్) పాల్గొన్నారు.

గిరిజనలతో మాట్లాడుతున్న మాజీమంత్రి దగ్గుపాటి

గిరిజన తాండాల్లో దగ్గుబాటి పర్యటన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం
నల్లమల అటవీ ప్రాంతంలోని హనుమంతునిగూడెం, పునరావాస కాలనీ, అంకమ్మ గూడెంలలో మాజీ మంత్రి దగ్గుపాటి వెంకటేశ్వరరావు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి గిరిజనులతో మాట్లాడారు. వారి ఆచార వ్యవహారాలు, జీవన స్థితిగతులు, విద్యా, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మన సంస్కృతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మన్నె రవీంద్ర, శంకరాద్రిపాలెం సర్పంచి బోడా శ్రీశైలపతినాయుడు, గిరిజన నాయకులు మూగెన్న, ఈదన్న, చెవుల అంజయ్య, టిడిపి నాయకులు నలగాటి మల్లయ్య, నలగాటి చెన్నవీరయ్య పాల్గొన్నారు

నేడు పెదపూడిలో 'గడపగడపకూ'

ప్రజాశక్తి-అమృతలూరు
అమృతలూరు మండల పరిధిలోని పెదపూడి గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుందని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు రాపర్ల నరేంద్రకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు మెరుగు నాగార్జున పాల్గొంటారని తెలిపారు. కావున వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ మహబూబ్ సుభాని

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-అమతలూరు
జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణపనులు ప్రారంభించాలని ఎంపిడిఒ ఎస్‌కె మహబూబ్ సుబానీ అధికారులను ఆదేశించారు. యలవర్రు గ్రామంలో జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన లబ్ధిదారులు తమకు ప్రభుత్వమే ఇంటిని నిర్మించి ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారని, ఆ ప్రకారం వారికి బ్యాంకు రుణాలు మంజూరు చేయించి ఇంటి నిర్మాణ పనులను మొదలుపెట్టేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాపర్ల నరేంద్ర కుమార్, హౌసింగ్ ఎఇ గాంధీ, ఇఒపిఆర్‌డి మరియకుమారి సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ టెక్నాలజీపై సెమినార్

ప్రజాశక్తి-వేటపాలెం
5జి, 6జి కమ్యూనికేషన్ టెక్నాలజీపై సెయింట్‌ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ ఇసిఇ బ్రాంచ్ విద్యార్థులకు సెమినార్ నిర్వహించినట్లు కాలేజీ సెక్రటరీ వనమా రామకృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరల్డ్ టెలివిజన్‌డే సందర్భంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీర్స్, స్టూడెంట్స్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో 5జి, 6జి రీసెర్చ్ ప్రాస్‌పెక్టివ్ అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపల్ మొయిద వేణుగోపాల రావు, హైదరాబాద్ మహేంద్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ బిఎస్ రావు, వెబినార్ కన్వీనర్ సుకన్య పాల్గొన్నారు.

జిల్లాపరిషత్ పాఠశాల పరిశీలన

ప్రజాశక్తి-తర్లుపాడు
స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలను మార్కాపురం డిప్యూటీ డిఇఒ చంద్రమౌళీశ్వరరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం గురించి విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు నాయుడు, ఆనంద్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

ప్రజాశక్తి-పొదిలి
ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైసిపి పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం పొదిలి నగర పంచాయతీ 5 సచివాలయం పరిదిలోని 19వవార్డులో బెస్తపాలెం, పొదిలిమ్మనగర్‌లలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేసేందుకు వాలంటీర్లు సచివాలయసిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్యం, మంచినీటి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు, మహిళలు ఆయనకు విన్నవిం చారు. ఈసమస్యలపై తక్షణం చర్యలు తీసుకోవాలని నగర పంచాయతీ సిబ్బందిని ఆయన ఆదేశించారు. అనంతరం పొదిలమ్మ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ

ధృవపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

కార్యక్రమంలో మర్రిపూడి, కెకెమిట్ల ఎంపిపిలు వాకా వెంకట రెడ్డి, మోఓరబోయిన మురళికృష్ణ, మాజీ ఎంపిపి కోవెలకుంట్ల నరసింహారావు, మండల పట్టణ పార్టీ కన్వీనర్‌లు దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, ఎస్‌కె నూర్జాహాన్ బేగం, వైసిపి రాష్ట్ర, జిల్లా కార్య దర్శులు సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, మండల వైసిపి మాజీ కన్వీనర్‌లు గుజ్జుల సంజీవ రెడ్డి, జి శ్రీను, నాయకులు యక్కలి శేషగిరిరావు, నగర పంచాయతీ కమీషనర్ డానియల్ జోసఫ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఉపాధ్యాయుడి తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం...

ప్రజాశక్తి-పొదిలి
పట్టణంలోని పొదిలమ్మ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు గైర్హాజరుపై ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. గడప గడపకూ కార్యక్రమంలో సమీపంలోని పాఠశాలను సందర్శిం చారు. విద్యార్థులు ఒంటరిగా ఉండటాన్ని గమనించి వారితో మాటామంతీ కలిపారు. టీచర్ ఇంకా రాలేదని విద్యార్థులు తెలపడంతో ఆయన విద్యాశాఖాధికారికి ఫోన్ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు చైల్డ్ కేర్‌లీవ్‌లో ఉండటంతో మరోక ఉపాధ్యాయుడిని డిప్యూ టేషన్ వేసినట్లు వివరించారు. విద్యార్థుల సంఖ్యపై విచారించగా ఏడుగురు విద్యార్థులు మాత్రమే ఉన్నట్లు తెలిపారు. నాడు నేడు కార్యక్రమంలో ఈ పాఠశాలకు రూ.12లక్షలు మంజూరు అయిన విషయాన్ని ప్ర స్తావించిన ఎమ్మెల్యే ఏడుగురు విద్యార్థులకు అంత ఖర్చు అవసరమా అని ఎంఇఒ వాకబు చేశారు. అందుకు పాఠశాలల పునర్విభజన తరువాత 3నుండి ఐదు తరగ తుల విద్యార్థులు ఉన్నత పాఠశాలలో కలిపినట్లు వివరించారు.

ఆర్‌బికెల ద్వారానే ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్
రైతుభరోసా కేంద్రాల ద్వారానే వరి ధాన్యం కొనుగోలు జరుగుతుందని మార్కాపురం మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండలంలోని నాయుడుపల్లి , గజ్జలకొండ గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాలలో ఎఒ దేవిరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలుపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2022లో వరి పంట పండించిన రైతుల దగ్గరి నుంచి, సమీప రైతుభరోసా కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధర ప్రకారం సాధారణ రకం 100 కేజీలు రూ2040లు, గ్రేడ్-ఏ రకం 100 కేజీలు రూ.2060లు ఉంటుందని తెలిపారు. అయితే కనీస మద్దతు ధరకు రైతులు ధాన్యం అమ్ముకోవాలంటే, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల ఆధారంగా తేమశాతం ,రంగు తదితర అంశాలను పరిగణలోనికి తీసుకుంటామని తెలిపారు. ఈ-క్రాప్ లో నమోదు అయ్యి, ఈ కెవైసి చేయించుకొని ప్రభుత్వమద్దతు ప్రకారం అమ్మలనుకొనే రైతు వద్ద నుండే ధాన్య సేకరణ జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . కార్యక్రమంలో విఎఎ కర్రా పావనీశ్వరి, వెంకటేశ్వర్లు , రైతులు పాల్గొన్నారు.

శాస్త్ర పరిజ్ఞానంలో రాణించాలి

ప్రజాశక్తి-దరిశి
విద్యార్థులు శాస్త్ర పరిజ్ఞానంలో రాణించాలని మండల ఉపాధ్యక్షుడు సోము దుర్గారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తూర్పువెంకటాపురం జిల్లాపరిషత్ హైస్కూల్ నందు సైన్స్ డే సంధర్బంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్‌కు సంబంధించిన కిట్లను ఉచితంగా ఇచ్చారు. ఇలాంటి పరికరాలను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ జోసఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-పొదిలి
స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పధకాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి విజయభాస్కర్ పరిశీలించారు. పాఠశాలలో విద్యార్దుల సంఖ్య, హాజరు శాతం ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి పొదిలమ్మనగర్ పాఠశాలను సందర్శించడం అక్కడ ఉపాధ్యాయులు లేకపోవడంపై విచారించినట్లు సమాచారం.

నివారణ చర్యలు తీసుకోవాలి : ఎఒ

ప్రజాశక్తి-పొదిలి
మినుము, బొబ్బర, పెసర పంటలను ఆరంచు పురుగులు, తెగుళ్ళు నివారణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్‌కె జైనులాబ్దిన్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని మాదాలవారిపాలెం, ఓబులక్కపల్లి రైతు భరోసా కేంద్రాల పరిధిలోని పంటలను పరిశీలించారు. పొగాకు లద్దెపురుగు, తెల్లదోమ, తామర పురుగు, మారుకామచ్చల పురుగు సోకిన సందర్భంగా వాటి లక్షణాలు, నివారణ చర్యలు వివరించారు. బూడిద తెగులు, సీతాఫలం తెగులు, పల్లాకు తెగుళ్ల నివారణకు సమగ్ర యాజమాన్యం చర్యలు వివరించారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

జిల్లా స్థాయి పోటీలకు పిఎన్‌సిఎ విద్యార్థులు

ప్రజాశక్తి-శింగరాయకొండ
సిఎంకప్ పోటీల్లో పాల్గొనే వాలీబాల్, కబడ్డీ జట్ల ఎంపిక కోసం కొండపి నియోజకవర్గ స్థాయిలో ఈనెల 19, 20 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో శింగరాయకొండలోని పిఎన్‌సిఎ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపి నియోజక వర్గ స్థాయి వాలీబాల్, కబడ్డీ జట్లకు ఎంపికయ్యారు. తమ విద్యార్థులు నియోజక వర్గ స్థాయి జట్లకు ఎంపిక కావడం పట్ల కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి సంతోషం వ్యక్తం చేశారు. వాలీబాల్ జట్టుకు ఐదుగురు, కబడ్డీ జట్టు కు నలుగురు విద్యార్థులకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. నియోజక వర్గ స్థాయి జట్లకు ఎంపికైన విద్యార్థులు, కోచ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శివను మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల
పెద్దదోర్నాలలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను డిపిఒ నారాయణరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ జగనన్న సంకల్పంలో భాగంగా తడి, పొడి చెత్తలను వేరు చేసి అభివృద్ధి చేయాలన్నారు. తద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ప్రతి పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు, రంగయ్య, సచివాలయ కార్యదర్శులు కృపాచారి, బ్రహ్మేచారి పాల్గొన్నారు.

వైద్యాధికారులను అభినందిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఉత్తమ వైద్యాధికారులకు ప్రశంస

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో అత్యుత్తమ సేవలు ప్రదర్శించిన పలువురు వైద్యాధికారులను ప్రశంసాపత్రాలను కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అందజేశారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన వైద్యాధికారులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికి ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పథకంలో భాగంగా ప్రకాశం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రణాళిక ప్రకారం ప్రతి రోజూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ పథకంలో భాగంగా మొత్తం 54 రకాల మందులు, 14 రకాల పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో వైద్య అధికారి నేరుగా గృహాలు సందర్శించి.. అవసరమైన వారికి సత్వర వైద్య సేవలు అందించటం జరుగుతుందన్నారు. ఈ పథకంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన పెట్లూరు ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ అనూష అజిత్ , కరవది ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ వాణి, మాచవరం ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ స్వప్న, జరుగుమల్లి ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ సరస్వతి, ముండ్లమూరు ప్రాథమిక వైద్య అధికారి జ్యోతిని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ మాధవీలత, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో

గణనీయ పురోగతి కనిపించాలి

అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జగనన్న కాలనీ లేఔట్లలోని ఇళ్ల నిర్మాణ పనులలో ప్రతి వారం గణనీయమైన పురోగతి కనిపించాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ పనులపై సంబంధిత అధికారులతో ఆయన మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల 21వ తేదీనాటికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో ప్రతి వారం కేటాయించిన లక్ష్యాన్ని కచ్చితంగా చేరుకోవాలని పునరుద్ఘాటించారు. మండలాల వారీగా పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. నిర్మాణ పనులు తుది దశకు చేరిన చోట లబ్ధిదారులు వాటిని త్వరగా పూర్తి చేసేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. డిఆర్‌డిఎ, హౌసింగ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలని, ఇళ్ల నిర్మాణానికి

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఎదురవుతున్న లాజిస్టిక్, ఆర్థిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మేస్త్రీలు, నిర్మాణ సామగ్రి సరఫరా దారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఇళ్ల నిర్మాణం వేగం పుంజుకునేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ పేరయ్య, ఈఈలు, డిఈఈలు, ఏఇలు, డిఆర్‌డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

9న ఐఆర్‌డిఎఐ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇన్సూరెన్స్ రంగంలో ప్రభుత్వ ఆధిపత్యాన్ని దెబ్బ తీసే విధంగా జరుగుతున్న ప్రయత్నాలను విరమించుకోవాలని కోరుతూ డిసెంబర్ 9న ఐఆర్‌డిఏఐ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యల్.ఐ.సి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసిఏఒఐ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఎల్ఐసిఏఒఐ ఒంగోలు బ్రాంచి సమావేశం స్థానిక యు.టి.యఫ్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. రాజశేఖర్ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడమే పనిగా పెట్టుకున్నా

మాట్లాడుతున్న ఎల్ఐసి యూనియన్ నేతలు

రని విమర్శించారు. ఛలో ఐఆర్‌డిఏఐ సన్నాహకంగా ఈ నెల 28న బ్రాంచి ఆఫీసుల వద్ద జరిగే నిరసనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎల్ఐసిఏఒఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శివయ్య, డివిజన్ జనరల్ సెక్రటరీ నరసింహారావు, కోశాధికారి ధనుంజయ, యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కె.బాలచంద్రం, ఒంగోలు బ్రాంచి కార్యదర్శి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై..

పోరాడేది పిడిఎఫ్ ఎమ్మెల్సీలే..

- అడ్డగోలుగా వ్యవహరిస్తున్న రాజకీయ పార్టీలు
- ఓటర్ల నమోదు అక్రమాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు
- పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై గళం విప్పేది పిడిఎఫ్ ఎమ్మెల్సీ లేనని పిడిఎఫ్ బలపర్చిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియలో రాజకీయ పార్టీలు అడ్డగోలుగా వ్యవహరించాయని విమర్శించారు. తూర్పు రాయలసీమ నియోజకవర్గ పరిధిలో ఈ నెల 5వ తేదీ నాటికి 2.66 లక్షల దరఖాస్తులు వస్తే 7వ తేదీ నాటికి 4.18 లక్షల దరఖాస్తులు దాఖలయ్యాయన్నారు. సుమారు 1.50 లక్షల దరఖాస్తులు ఒక్క రోజులోనే వచ్చాయన్నారు. వాలంటీర్ల ద్వారా అధికార పార్టీ, మరో వైపు ప్రతిపక్ష పార్టీ పెద్ద సంఖ్యలో దరఖాస్తులు ఇచ్చాయన్నారు. ఈ విషయమై ఎన్నికల సంఘానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారన్నారు. రాష్ట్రంలో 60 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 2.45 లక్షల మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరికి ఉద్యోగ భద్రత లేదన్నారు. పంజాబ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లలో సిపిఎస్‌ను రద్దు చేశారని, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలిస్తే సిపిఎస్ రద్దు చేస్తామని ప్రియాంక గాంధీ, గుజరాత్‌లో ఆప్ గెలిస్తే సిపిఎస్ రద్దు చేస్తామని సిఎం కేజ్రీవాల్ ప్రకటించారన్నారు. పాదయాత్ర సమయంలో సిపిఎస్‌ను రద్దు చేస్తామని సిఎం ప్రకటించి మూడేళ్ళు అవుతున్నా.. జాప్యంపై సిఎం జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయులు అసంతృప్తితో ఉన్నారని, వారు దాచుకున్న పిఎఫ్, ఎపిజిఎల్ఏ డబ్బులను ఇవ్వట్లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు ఎప్పుడూ ఉండేవేనని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన ఆరు డిఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి, డిఏ అరియర్స్, విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన డిఏ అరియర్స్ చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, ఉద్యోగులు ప్రజలలో భాగమనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. తాను ఎమ్మెల్సీగా గెలిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ, రైతులు, నిరుద్యోగులు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. శాసనమండలిలో ప్రజా గొంతుక వినిపిస్తామన్నారు. ప్రభుత్వం మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఎస్సై, గ్రూపు-3, 4 పోస్టులను విడుదల చేయాలన్నారు. అదేవిధంగా ఎపి రెసిడెన్షియల్, గిరిజన పాఠశాలలు, కెజిబివిలలో పనిచేస్తున్న సిఆర్‌టి, పిజిటిల సమస్యలపై చర్చిస్తామని, వారు చేస్తున్న పనికి, ఇస్తున్న వేతనానికి సంబంధం లేదన్నారు. పిఆర్‌సి అమలు చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓవి వీరారెడ్డి, ఎస్.రవి, సహాధ్యక్షురాలు జి.ఉమా మహేశ్వరి, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.శ్రీనివాసరావు, సిపిఎస్ ఉద్యోగుల జిల్లా కన్వీనర్ షేక్ అబ్దుల్ హై పాల్గొన్నారు.

విద్యారంగంలో నూతన శకం ఆరంభం

జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో విద్యారంగంలో నూతన శకం ఆరంభమైందని జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి పట్టణంలో ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాదరెడ్డి కలిసి ఆమె పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో దాదాపు రూ.1.36 కోట్లతో నిర్మించే భవన సముదాయ నిర్మాణానికి, ఎన్ఎస్‌పి కాలనీలో రూ.40 లక్షలతో నిర్మించిన సైడు కాల్వల ప్రారంభోత్సవం చేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.62 లక్షలతో నిర్మించే నాడు-నేడు పనులకు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.44 లక్షలతో నిర్మించే నాడు-నేడు పనులకు శంకుస్థాపన చేశారు.

భూమి పూజ చేస్తున్న బూచేపల్లి

రూ.36 లక్షలతో పల్లపోతువారి బజారులో నిర్మించిన సిమెంటు రోడ్డును ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలలు, వసతి గృహాలలో వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా నిధులు కేటాయించిందన్నారు. నాడు-నేడు పథకంతో పాఠశాలల రూపు రేఖలు మారాయన్నారు. ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రంగాలలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, వైస్ ఛైర్మన్ బాపతు వెంకటరెడ్డి, ఎంఈఓ టి.రవి, ప్రధానోపాధ్యాయులు దాసరి సుబ్బారావు, నల్లూరి వెంకటేశ్వరరావు, చల్లా శ్రీను, వైస్ ఎంపిపి జ్యేష్ట శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖరరెడ్డి, యూత్ అధ్యక్షులు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు భీమన వెంకటరావు, వెంకటరావు, జి.చంద్ర పాల్గొన్నారు.

జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

కెవిపిఎస్ జిల్లా కమిటీ పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ పిలుపునిచ్చారు. స్థానిక కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లాకమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు అట్లూరి రాఘవులు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎల్ బి.జి భవన్‌లో జిల్లా మహాసభ జరుగుతుందని, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్రా మాల్యాద్రి, జిల్లాలో సంఘం వ్యవస్థాపకులు జాలా అంజయ్య పాల్గొంటారన్నారు. ఆత్మగౌరవం సమానత్వం కులనిర్మూలన లక్ష్యాలుగా 1998 అక్టోబర్ 2వ తేదీన ఏర్పడిన కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అనేక సమస్యలపై సమరశీల

మాట్లాడుతున్న రఘురాం

పోరాటాలు నిర్వహించి దళితులకు అండగా నిలిచిందన్నారు. జిల్లాలో ఈ మధ్యకాలంలో సింగరాయకొండ మండలం మూలగుంటపాడు దళితులపై దాడి జరిగిన నేపథ్యంలో, పెరిదేపి గ్రామ దళితుడు సొలస రామ బ్రహ్మయ్య హత్యపై, దళిత టీచర్ ఇంటికి దారి లేకుండా అడ్డంగా గోడ నిర్మాణం చేసిన పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని సంఘంగా ఆందోళన కార్యక్రమాలు చేసి దళితులకు భరోసాగా నిలబడి ఆత్మవిశ్వాసం ఇవ్వగలిగిందన్నారు. దళితుల రక్షణ చట్టాలని తుంగలో తొక్కి దళితులపై దాడులు దౌర్జన్యాలు సాగిపోతున్నాయన్నారు. దోపిడి వర్గ పాలకుల రాజ్యంలో దళితులకు రక్షణ కరువైందని, ఈ సందర్భంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడటం, హక్కుల సాధనకు పూనుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ప్రకాశం జిల్లా ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సమావేశంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మోజెస్, అత్తంటి శ్రీనివాసరావు, టి.రామారావు, జె. రాజు, జిల్లా కమిటీ సభ్యులు జేసు రత్నం, జె.సంజీవరావు, కాలే మల్లికార్జునరావు, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.